RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 03 ఆదివారం సంపుటి : 28 సంచిక : 49



2లో

## కలిసి కట్టుగా పని చేస్తే విజయం మనదే - కందుల

# అట్టహాసంగా ప్రారంభమైన అన్నా ప్రచార యాత్ర

### - ఎపిఐఐసి చైర్మన్,మాజీ ఎమ్మెల్యే జంకెతో కలిసి ప్రారంభం





అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు శనివారం మార్కాపురం పట్టణంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన కంభం రోడ్డు లోని నాగుల పుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి అశేష అభిమానుల నడుమ 13వ వార్డుకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి తో కలిసి అన్నా రాంబాబు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ నవరత్నాల పేరుతో జగనన్న పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేశాడని, మరో సారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. మార్కాపురం నుండి పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. మార్కాపురం నుండి కూడా అన్నా రాంబాబును ఎమ్మెల్యేగా 2లో

---

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి,, కలెక్టర్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఈనెల 6న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్సీపీ సమన్వయకర్త చంద్రశేఖర్ ముఖ్యమంత్రి పర్యటన కోసం స్థలం పరిశీలన చేశారు.స్థానిక వినుకొండ రోడ్డు, మాచర్ల రోడ్డులో సభాస్థలి కోసం అనుకూలమైన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈనెల 6న ముఖ్యమంత్రి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించనున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు అందజేశారు. హెలిపాడ్ ఏర్పాటుతో పాటు ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్కుకు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా,స్థానిక నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో లేగదూడ మృతి

### - నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు



అగ్నిన్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణం కొండేపల్లి రోడ్డులో ఆవు దూడ మీద కుక్కలు దాడి చేయగా ఆవు దూడ మృతి చెందింది. మార్కాపురం పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు ఎన్నిసార్లు మున్సిపాలిటీ వారికి విన్నవించిన స్పందన లేకపోవడం దురదృష్టకరమని ప్రజలు వాపోయారు. ఈ విషయంపై బిజెపి నాయకులు స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

## రథం బజార్ లో ఇంటింటికి బి జె పి



అగ్ని న్యూస్,మార్కాపురం: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు ప్రజాపోరు 2 లో భాగంగా మార్కాపురం పట్టణంలోని అమ్మవారి శాల వీధి, రథం బజారుల్లో ఇంటింటికి తిరిగి కమలం గుర్తుపైన ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజినీ, జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణ,గ్రంథె వెంకట సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులుసింగరి సత్యనారాయణ,ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి జలుకూరి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి గోడపత్రిక ఆవిష్కరణ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: త్రిపురాంతకం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బాల త్రిపుర సుందర దేవి అమ్మవారి ఆలయాన్ని శనివారం యర్రగొండపాలెం వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ముందుగా నాయకులు ఆయనను పూలమాల తో సన్మానించి, ఘనంగా స్వాగతం పలికారు. వీరి వెంట ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, నాయకులు దుగ్గెంపూడి వెంకటరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# కలిసి కట్టుగా పని చేస్తే విజయం మనదే - కందుల

అగ్ని న్యూస్, పొదిలి:వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కలిసి కట్టుగా పని చేస్తే విజయం మనదే అని తెలుగు దేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి మండలంలోని ఉప్పలపాడు, గోగినేని వారి పాలెం ,అన్నవరం గ్రామాల్లో శనివారం పర్యటించారు. వివిధ గ్రామలలో తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచకాలకు హద్దే లేకుండాపోయింది అని, వైసిపి అరాచక పాలనకు చమరగీతం పాడాలంటే వచ్చే ఎన్నికల్లో కుల మతాల కతీతంగా తెలుగు దేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తానని, మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తానని మార్కాపురం నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన అన్నా ప్రచార యాత్ర

గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ప్రచార కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, మాజీ ఎయంసీ చైర్మన్ లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్ 2 చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్,కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి, అమీరుల్లాఖాన్, ఎయంసీ డైరెక్టర్ లు మఖ్బుల్ బాషా, పియల్పీ యాదవ్, రంగస్వామి గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెరుమాళ్ళ కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో లేగదూడ మృతి

ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాట్లాడుతూ గోశాల నిర్మాణం త్వరితగతిని పూర్తి చేయాలని కోరినప్పటికీ గోశాల నిర్మాణంలో మున్సిపల్ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి త్వరిత గతిన గోశాల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ధర్నా కార్యక్రమం బిజెపి నాయకులు శాసనాల సరోజిని, కంభం వెంకటరమణ, చంద్రశేఖర్, వాసవి ప్రియ, లక్ష్మీదేవి, సుబ్బారావు, మురళీకృష్ణ, రాజా శ్రీకాంత్, జీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు చంద్రశేఖర్ పర్యటన



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని పాత అన్న సముద్రం లో నేటి సాయంత్రం 4 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ మొట్ట మొదటి సారి ఎన్నికల ప్రచారం సమర శంఖారావం మోగిస్తారని ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. గ్రామంలో 5 నుంచి 7 గంటల వరకు మన ఊరికి మన చంద్రశేఖర్ అన్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# బావమరుదులపై దాడి చేసి పరారైన బావ



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని దిగువ మెట్ట గ్రామంలో దారుణం చోటు చేసుకుంది.కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త వెంకటేశ్వర్లు భార్య అచ్చమ్మ పై దాడి చేస్తుండగా బావమరుదులు అడ్డగించారు. దీంతో అడ్డం వచ్చారని ఆగ్రహంతో ఊగిపోతూ ముగ్గురు బావమరుదులపై వెంకటేశ్వర్లు గొడ్డలితో దాడి చేసిపరారయ్యాడు. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొడ్డలితో దాడి చేసి పరారైన నిందితుడు వెంకటేశ్వర్లు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## దివ్యాంగునికి ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొల మారి శ్రీనివాస రెడ్డి సహకారంతో ఆయన క్యాంప్ కార్యాలయ ం నందు వికలాంగుడికి గిద్దలూరు శాసనసభ్యులు, మార్కా పురం సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు యువ నా యకులు కృష్ణచైతన్య ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జడ్పీటీసి నారు బాపన రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకట రంగారెడ్డి, సవ్వాని నారా యణ, కొలగట్ల శివారెడ్డి, నూనె శివారెడ్డి, పుల్లారెడ్డి, రవి చం ద్రారెడ్డి,దాసరి వెంకటేశ్వర్లు, సర్పంచ్ రమణయ్య ,బట్టగిరి వెం కటరెడ్డి ,దూదేకుల తుమ్మల, వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్య కర్తలు పాల్గొన్నారు.









## డ్రైవర్ సమయ స్ఫూర్తితో తప్పిన ప్రమాదం

అగ్ని న్యూస్,గిద్దలూరు:గిద్దలూరు డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు ఒంగోలు నుండి గిద్దలూరు వెళ్లే క్రమంలో పొదిలి ఎల్ ఐ సి కార్యాలయం వద్దకు రాగానే కుడి వైపు ముందు టైరు వద్ద మ ంటలు చెలరేగాయి.దీంతో అప్రమత్తమైన డ్రైవర్ రమేష్ వెంట నే బస్సు ఆపి ప్రయాణికులను క్రిందకు దింపారు. టైర్ కాలి పోవడం గమనించి స్థానికులు వెంటనే నీళ్లు పోసి మంటలను ఆర్పేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.అయితే మ ంటలు రావడానికి కారణం డ్రమ్ పట్టేయడం వలనఅని డ్రైవర్ రమేష్ తెలిపారు.ప్రయాణికులను వేరొక బస్సులో గమ్యస్థానా లకు చేర్చారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

**- సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ**




అగ్ని న్యూస్,గిద్దలూరు: నేడు జరగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని గి ద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ .సుమయ కోరారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం పై డా సుమయ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిద్దలూరు మండలంలో ఈ నెల మూడు నుంచి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఆదివారం రోజున జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 85 బూత్ లను,08 మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జనసమ్మర్దం ఎక్కువగా సంచరించే చోట రైల్వే స్టేషన్ల లో, బస్టాండ్ లలో ప్రధాన కూడళ్ళ వద్ద కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తర్వాత మూడు నాలుగో తేదీలు ఆశాలు , ఏఎన్ఎంలు మిగిలిన వారికి ఇంటింటికి వెళ్లి పోలియో చుక్క లు అందిస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పల్స్ పోలియో వేయించుకొని పోలియో మహమ్మారి రాకుండా తరిమికొట్టాలని తల్లిదండ్రులు ప్రజలు దీనికి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణం శెట్టిపల్లె మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ,కోటగడ్డ అర్బ న్ హెల్త్ క్లినిక్ డాక్టర్ మహబూబ్ షరీఫ్,నంద్యాల రోడ్డు అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్ భార్గవ రంగారెడ్డి,కృష్ణం శెట్టిపల్లె, సంజీరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు ,హెల్త్ అసిస్టెంట్లు ,వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు,ఆశలు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



## సగిలేరు కాల్వ సమస్య పరిష్కారానికి నడుం బిగించిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గ కేంద్రంలో సమస్యల పరిష్కారానికై నడుం బిగించిన వైఎస్ఆర్సిపి ఇ న్చార్జ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి.తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్న మాటకు నిదర్శనంగా తన సొంత నిధులు వెచ్చించి సగిలేరు కాలువలో పెరిగిన చిల్ల చెట్లను జెసిబి లతో తొలగించి తక్షణ పరిష్కారం చూపారు.సగిలేరు ముంపు పరివాహక ప్రాంత ప్రజల సమస్యను శాశ్వతంగా అతి త్వరలో పరిష్కరిస్తానని కుందూరు నాగార్జున రెడ్డి తెలియజేశారు.గిద్దలూరు నియోజకవర్గ సమస్యల పరిష్కారమే తన ఎజెండా అని , సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడైనా ముందుంటానని ప్రజ లకు మెరుగైన సేవలు అందించడంలో వెనుకాడబోనని అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గడ్డివాము దగ్ధం



అగ్ని న్యూస్, గిద్దలూరు:మండలంలోని ముండ్లపాడు గ్రామంలో గంజి భద్రయ్య మెమోరియల్ హై స్కూల్ సమీపంలో, ముండ్లపాడు గ్రామంలోని మండ్ల రంగస్వామి కి చెందిన గడ్డి వాముకు నిప్పంటుకొని కాలిపోయింది. కాలుతున్న గడ్డి వామును చూసిన స్థానికులు అగ్ని మాపక శాఖకు సమాచారం ఇవ్వగా, గిద్దలూరు ఫైర్ సర్వీస్ వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు.

# సుబ్బారావును పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,పొదిలి: పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జి. చెంచు సుబ్బారావు అనారోగ్యంతో ఒంగోలు లోని సంఘ మిత్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు శనివారం ఆయనను పరామర్శించారు. శనివారం ఎమ్మెల్యే అన్నా ఒంగోలుకు వెళ్లి ఆయనను పరామర్శించి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అన్నా వెంట పలువురు వైసీపీ నాయకులు, ఉన్నారు.

# నేడు పల్స్ పోలియో.. విజయవంతం చేయండి- డాక్టర్ రవి



అగ్నిన్యూస్, పెద్దారవీడు: పెద్దారవీడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో నేడు జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా శనివారం ప్రచార కార్యక్రమాన్ని డాక్టర్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదేవిధంగా రెండు పోలియో చుక్కలు పిల్లలకు వేయిస్తే పోలియో మహమ్మారిని తరిమి వేయవచ్చని తెలియజేశారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త ఆశ కార్యకర్త ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని తమ తమ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి చిన్నారి పోలియో చుక్కలు అందే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని , అంతేకాకుండా జలుబు, జ్వరం విరోచనాలు ఇటువంటి అనారోగ్య సమస్య ఉన్న ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభాని ఎం ఎం ఓ అంకన్న తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దివ్యాంగుడికి బ్యాటరీ వాహనం పంపిణీ చేసిన అన్నా




అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని మొద్దులపల్లి గ్రామం లో ఓ దివ్యాంగుడికి బ్యాటరీ వాహనాన్ని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి చైర్మన్ , జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, ఎయంసీ డైరెక్టర్ పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దంకి కి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నేతలు



అగ్ని న్యూస్,మార్కాపురం: అద్దంకిలో జరిగే ఎమ్మార్పీఎస్ సభ కు మార్కాపురం ఎంఆర్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పందిటి కాశీ రావు ఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు తరలి వెళ్లారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని పందిటి కాశి రావు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా పందిటి కాశీరావు నియోజకవర్గంలోని మాదిగ పల్లెలో విస్తృతంగా పర్యటించి, ఎస్సీ వర్గీకరణపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్పీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పోతలపాడు లో బాబు ష్యూరిటీ



అగ్ని న్యూస్, తర్లుపాడు:మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల రోహిత్ రెడ్డి తర్లుపాడు మండలంలోని పోతలపాడు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలోఅమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, పోతలపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు




అగ్ని న్యూస్,కోమరోలు:పుట్టినరోజు నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ అశోక్ తెలిపారు. నేడు దగ్గరలో ఉన్న పోలియో కేంద్రం వద్ద పోలియో చుక్కలు వేయించాలని అని వైద్యశాఖ అధికారులు చైతన్య దీపక్,అశోక్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్బీఎన్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు పోలియో చుక్కలు వేయించాలంటూ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు.

## విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక పర్యవేక్షణ

### - యం ఈ ఓ పి ఆంజనేయులు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం : మండలంలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాల స్థాయి విద్యార్థులకు ఆరోగ్య సమాచారం నమోదు చేయుటకు 1-5 తరగతులు,6-10 తరగతుల విద్యార్థులకు ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేసినట్లు యం ఈ ఓ పి ఆంజనేయులు తెలిపారు. ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధవహించాలని , ఆరోగ్యం సరిగా లేక 1,2 రోజులు బడిమానివేస్తే మనం శ్రద్ధ వహించకపోతే శాశ్వతంగా బడికి దూరమయ్యే ప్రమాదం వుందని తద్వారా ఆ విద్యార్థులు జీవితం పాడై పోవటమే గాక డ్రాప్ ఔట్ సంఖ్య పెరగటం , విద్యాస్థాయి కుంటుబడటం కూడా జరుగుతుందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి 1నుంచి 5 తరగతులు 5181 మంది 6 నుంచి10 తరగతులు 4017 మంది విద్యార్థులు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారనీ అందరికీ ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రతీ నెలలో వారికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది వారు పరీక్షలు నిర్వహిస్తారనీ వాటిని నమోదు చేసుకోవాలని సంబంధిత రికార్డులు నిర్వహించు కోవాలన్నారు. హెల్త్ కార్డ్స్ లో విద్యార్థుల వయస్సు బరువు, ఎత్తు, టీచర్స్ నమోదు చెయ్యాలి. బ్లడ్ గ్రూప్,రక్త హీనత, తరచుగా వచ్చే ఇతర అనారోగ్యసమస్యలు డాక్టర్స్ వచ్చినప్పుడు వారి ద్వారా నమోదు చేయించాలని యం ఈ ఓ తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కంటే ఉపాధ్యాయులతోటే ఎక్కువ సమయం గడుపుతారనీ వారి సమగ్ర సమాచారం పై అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమం అయినా బాధ్యత గా చేయాలనీ , విద్యార్థులు ఆరోగ్యం గా వుంటేనే బాగా చదువుకోగలుగు తారనీ వారి ఆరోగ్యం పై పర్యవేక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ తో పాటు ఫిర్కి యాప్, నిష్ఠ , యు డైస్ ప్లస్తదితర అంశాలపై చర్చించి ఇంకా పూర్తికాని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఓ లతో పాటు కాంప్లెక్స్ హెచ్ యం లు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,సి ఆర్ యం టి లు పాల్గొన్నారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS

# సిద్ధం సభలతో అమాంతం పెరిగిన వైఎస్సార్సీపీ గ్రాఫ్


## - సిద్ధం పోస్టర్, ప్రచార పాట ఆవిష్కరించిన రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి



అగ్ని న్యూస్,ఒంగోలు: సిద్ధం సభలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, దీంతో వైఎస్సార్సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగిందని వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్,రాజ్య సభ సభ్యులు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి శ్రీ వి విజయసాయి రెడ్డి అన్నారు. ఒంగోలులోని ఫంక్షన్ హాల్లో శనివారం నాడు సిద్ధం సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు అనంతరం సిద్ధం పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే ప్రచారం పాటను కూడా విడుదల చేశారు. అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ... సిద్ధం సభలకు ముందు, సిద్ధం సభల అనంతరం నిర్వహించిన సర్వేలు వైఎస్సార్సీపీ గ్రాఫ్ అమాంతం పెరిగినట్లు పేర్కొన్నాయని తెలిపారు. సిద్ధం సభలకు ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే ఎన్నికల్లో 175 కి 175 అసెంబ్లీ సీట్లు, 25కి 25 పార్లమెంటు సీట్లు గెలుస్తామని నమ్మకం మరింత బలపడుతోందని అన్నారు. ఈ నెల 10న బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో మేదరమెట్ల వద్ద చివరిది నాల్గవ సిద్ధం మహా సభ జరగనుందని,ఈ హాసభకు తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాల పరిధిలోని మొత్తం 43 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 15 లక్షల మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభకు హాజరైన వారికి భోజనం, త్రాగునీరు, మజ్జిగ, పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు హాతెలిపారు. ఇప్పటి వరకు బీమిలి, ఏలూరు, రాప్తాడు సిద్ధం సభలకు ఒకదానికి మించి మరో సభకుప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారని వివరించారు. గడిచిన నాలుగు సంవత్సరాల 10 నెలల కాలంలో ప్రజలకు ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఏమి చేశామన్న దానిపై ముఖ్యమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారని అలాగే రానున్న 5 సంవత్సారాల్లో ప్రజలకు మరింత మంచి పాలన ఏ విధంగా అందిస్తామన్న దానిపై, మేనిఫెస్టోలో ఏఏ అంశాలు పొందుపరుస్తున్నారన్న విషయాలను సభలో సీఎం జగన్ దిశానిర్దేశం చేస్తారని అన్నారు. మేనిఫెస్టో తయారవుతోందని త్వరలో విడుదల చేస్తారని అన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తారని అన్నారు. చివరి సిద్ధం మహా సభ ముగిసిన అనంతరం ఎన్నికల పర్వం మెదలవుతుంది. మార్చి 1314 తేదీల్లో ఎన్నికల ప్రకటన రానున్నట్టు భావిస్తున్నామని అన్నారు. సిద్ధం సభ 100 ఎకరాల స్థలంలో నిర్వహిస్తున్ననట్లు అవసరమైతే ప్రక్కనున్న మరో 100 ఎకరాలు కూడా వినియోగించుకుంటామని అన్నారు. సిద్ధం మహాసభ అనంతరం హావీలైనన్ని నియోజక వర్గాలు కవర్ చేసే విధంగా ఎన్నికల ప్రచారా సభలు నిర్వహిస్తామనన్నారు. గతంలో బీసీల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో ప్రజలందరికీ తెలుసని, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా జగన్ ప్రభుత్వం అందించిన చేయూత ఎవ్వరూ మర్చిపోలేదని అన్నారు. అనుకున్న టార్గెట్ తప్పక చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సిద్ధం సభలకు విశేష ఆదరణ లభిస్తోందని, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు పరిశీలకుల సమన్వయంతో పనిచేసి విజయం సాధిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కలిసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఏమాత్రం ప్రభావం చూపదని అన్నారు. అంతకుముందు పైన పేర్కొన్న 6 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 43 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకులకు మేదరమెట్ల సిద్ధం సభకు సన్నాహక సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి దిశానిర్దేశంచేశారు. 15 లక్షల మంది హాజరుకానున్న సభలో ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకుల అభిప్రాయలను అడిగి తెలుసుకున్నారు.. అలాగే తనపై నమ్మకంతో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అంతకు ముందు నెల్లూరు, ఒంగోలు జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మేరుగునాగార్జున, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు తదితరులు సభలో పాల్గొన్న వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, కాకాని గోవర్ధనరెడ్డి,అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, లోక్ సభ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, గురుమూర్తి, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, విజయనగరం జెడ్పి చైర్మన్ మజ్జీ శ్రీనివాసరావు,తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్, రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# అన్నా రాంబాబు

గిద్దలూరు శాసనసభ్యులు,
మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)